కర్నూలు | నంద్యాల
వార్త
14 సెప్టెంబర్ , 2023 గురువారం పేజీలు 4

# జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పకడ్బందిగా అమలు చేయాలి

- ఫ్యామిలీ డాక్టరు పథకం ప్రజల్లో మరింత ముందుకు
- విడియోకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి



**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** జగనన్న ఆరోగ్యశ్రీ సురక్ష పథకం ద్వారా డా.వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ఉచితంగా వైద్యం పేద ప్రజలకు ఎలా అందడం అనే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో విడియోకాన్ఫరెన్స్ నిర్వహించి రోడ్డు మ్యాప్ ఏర్పాటు చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటున్నట్లే వారి ఆరోగ్యాన్ని కూడ పరిరక్షించాలన్నారు. నెల రోజుల్లో జగనన్న సురక్ష పథకం ద్వారా 98 లక్షలకు పైగా సర్టిఫికెట్లను ఎలా అందించామో ఈ పథకాన్ని కూడ ప్రజల్లో అలాగే తీసుకెళ్లాలన్నారు. గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు పథకాన్ని పకడ్బందిగా అమలు చేయాలన్నారు. విలేజ్ క్లినిక్‌ల ద్వారా ఆ గ్రామాన్ని ఆరోగ్యపరంగా చేయిపట్టుకొని నడిపించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. గ్రామంలో ఒక ఇంట్లో ఏవరికైనా డయాలసిస్ జరుగుతున్నా, ఇంకేదైనా రోగాలున్నా వారం దరికి ఉచితంగా మందులు అందించడంతో వారి కుటుంబాన్ని ఆరోగ్యపరంగా ఉంచాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు, బీపీ, షుగర్ వంటితో బాధపడేవారికి చికిత్స అందించాలన్నారు. సెప్టెంబరు 30 నుంచి హెల్త్‌క్యాంపులు ప్రారంభం అవుతుందన్నారు. ఈనెల 15 నుంచి గ్రామంలో వున్న ప్రతి ఇంటిని వైద్యులు జల్లెడ పట్టే కార్యక్రమం నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తి అయ్యాయన్నారు. ప్రస్తుతం 3256 సేవలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చామన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రతిఒక్కరు కష్టపడి పనిచేయాలని చాలెంజ్‌గా తీసుకొని ఈకార్యక్రమాన్ని అందరు విజయవంతం చేయాలని విష్ యు అల్‌ది బెస్టు అని ముఖ్యమంత్రి ప్రసంగం ముగించారు.

## లంచం తీసుకుంటూ..
# ఏసీబీకి పట్టుబడిన వీఆర్వో..!

- వల పన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు



**మిడుతూరు, సెప్టెంబర్13, ప్రభాతవార్త ;** నంద్యాల జిల్లా మిడుతూరు మండలం జలకనూరు గ్రామానికి చెందిన వెంకటరమణయ్య తన ముగ్గురు కూతుళ్ల పేరిట తన భూమిని దాన విక్రయంగా రిజిస్టర్ చేయించాడు. సదరు భూమిని తన పేరు నుంచి వారి పేర్లపై ఆన్‌లైన్‌లో మార్పు చేసి పాసు పుస్తకాలు ఇవ్వడానికి గానూ వీఆర్వో వెంకటరమణారెడ్డి ఫిర్యాదుదారుడైన వెంకటరమణయ్య అనే వ్యక్తి నుంచి రూ.10 వేలు లంచం ఆశించి ముందుగా రూ.3 వేలు తీసుకుని మిగిలిన రూ.7 వేలు లంచం మిడుతూరు గ్రామంలోని తన ప్రయివేట్ కార్యాలయంలో తీసుకుంటూ ఉండగా బుధవారంనాడు ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. ఈ దాడు ల్లో ఏసీబీ ఇన్‌స్పెక్టర్‌లు తేజేశ్వర్ రావు, వెంకట కృష్ణారెడ్డి, ఇంతియాజ్ అహ్మద్, కృష్ణయ్య, వంశీనాథ్, సిబ్బంది పాల్గొన్నారని కర్నూలు ఏసీబీ డీయస్పీ వెంకటాద్రికి తెలియజేశారు. ఏసీబీ అధికారులు రైడ్ చేసే సమయంలో గమనించిన వీఆర్వో తన వద్ద ఉన్న డబ్బులను బయటికి విసేరయగా, ఏసీబీ అధికారులు ఆ డబ్బులను వెతికి స్వాధీనం చేసుకున్నారు.



**- ప్రజలకు ఏసీబీ డీయస్పీ విజ్ఞప్తి :** మీ చట్టబద్ధమైన పనిని చేయడానికి ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం ఆశిస్తే ముందుగా 14400 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని, సదరు లంచగొండి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కర్నూలు ఏసీబీ డీయస్పీ వెంకటాద్రి తెలిపారు.




కర్నూలు జిల్లాలో ఓటర్ సర్వే అంతా బోగస్ అని రాజకీయ నాయకులు, స్థానికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు, అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని మీడియా ముందు వాపోతున్నారు. అయితే కొన్నిచోట్ల ఇంటింటి సర్వే సక్రమంగా జరిగిందని తెలుస్తోంది. కానీ కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఇంటింటి సర్వే జరిగినట్లు ఆ ప్రాంతంలో ఉన్న పొలిటికల్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ కూడా సమాచారం లేదు. ఇంకా ఒక హోటల్ దగ్గర కూర్చుని అక్కడివారిని విచారించి ఇంటింటి సర్వే పూర్తి చేస్తున్నారు. మరికొన్ని చోట్ల ఓటర్ సర్వేకు రండి అని అడుకుంటే మాకు ఇతర మీటింగ్లు ఉన్నాయి రాలేమని తెగేసి చెబుతున్నారు. ఈ విధంగా ఒకటి కాదు రెండు కాదు చిత్రవిచిత్రమైన సంఘటణలు ఓటర్ సర్వేలో చోటు చేసుకోవడం గమనార్హం. ఇన్ని జరుగుతున్న మండల స్థాయి అధికారులు స్పందించడం లేదు. చివరకు వారికి ఫిర్యాదు చేసినా కూడా ఏ మాత్రం చలించడం లేదు. పైపెచ్చు తమ పరిధిలో ఓటర్ సర్వే సక్సెస్ అని ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తున్నారు. అసలు వ్యవహారం ఎలా జరుగుతోంది అంటే

కర్నూలు, ప్రభాతవార్త :

- ఇంటింటికి వెళ్లకుండానే ఇంటింటి సర్వే..
- రెవిన్యూ, బిఎల్ఓలపై స్థానికుల ఆగ్రహం
- రాజకీయ పార్టీల ఏజెంట్లు అడుక్కున్నా.. సర్వేకు రాని వైనం..!
- కర్నూలు మండల పరిధిలో చాలా గ్రామాల్లో సర్వే అక్రమాలు..!

• వివరాలు 2లో

# తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన



**కర్నూలు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను అదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 పై ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లతో జిల్లా కలెక్టర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా ను రూపొందించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను కలెక్టర్ అదేశించారు. సెప్టెంబర్ 15 నాటికి పెండింగ్ లో ఉన్న ఫార్మ్స్ ను తగిన ధృవ పత్రాలతో డిస్పోజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జంక్ క్యారెక్టర్స్, ఒకే ఇంట్లో పది మంది కంటే ఎక్కువగా ఉన్న ఓటర్లకు సంబంధించి డిస్పోజ్ చేసి ఈఆర్ఓ నెట్ లో అప్డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎఈఆర్ఓ లను అదేశించారు. ఎవరైనా తగిన డాక్యుమెంటేషన్ లేకుండా డిస్పోస్ చేస్తే సంబంధిత ఎఈఆర్ఓ ల మీద చర్యలు తప్పవన్నారు. ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, మల్టిపుల్ ఎంట్రీలు, డెత్ కేసులు, జంక్ క్యారెక్టర్స్ కు సంబంధించి కచ్చితంగా ఎలక్షన్ కమీషన్ ఆదేశాలను పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన తర్వాత వారితో మినిట్స్ లో కూడా సంతకం తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కువ ఓటర్లు, తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు, అత్యధిక మహిళ ఓటర్లు, ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు సందర్శించాలని ఎఈఆర్ఓ లను కలెక్టర్ అదేశించారు. 100 శాతం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన తర్వాతే పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ చేయాలన్నారు.. ముఖ్యంగా ఒకే కుటుంబంలోని కుటుంబ సభ్యులను ఒక్కటే పోలింగ్ స్టేషన్ లో ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కరెంట్, త్రాగు నీరు, ర్యాంప్, ఓటర్లకు ఎండ తగలకుండా టెంట్ ఉండాలని, టాయ్లెట్ విత్ రన్నింగ్ వాటర్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు.. ర్యాంప్ లేని వాటిని గుర్తించి నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ మధుసూధన్ రావు, ఎఈఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## వివేకాహత్య కేసుపై.. సిబిఐ,సిఐడి ఏమి చేస్తోంది..?

- మాజీ కేంద్ర మంత్రి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి
- రిలే నిరాహార ధీక్షలకు కదలొచ్చిన టీడీపీ శ్రేణులు



**కోడుమూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త ః** గత ఐదేళ్ల పాటు కడప మాజీ ఎంపి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై సిబిఐ,సిఐటి ఏమి చేసిందని మాజీ కేంద్ర మ ంత్రి,రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్విరామంగా తలపెట్టుతున్న రిలే నిరాహార ధీక్షలు ఇక్కడ ప్రారంభం అయ్యాయి. ఈ ధీక్షలనుద్ధేశించి కోట్ల సూర్య మాట్లాడారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ప్రజాధరణలను చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్‌రెడ్డి అక్రమ అరెస్టులకు దిగుతున్నారని ఆరోపంచారు. కక్ష పూరితమైన రాజకీయాలకు దిగడం మంచిదికాదన్నారు. ప్రజా క్షేత్రంలో బలబలాలు చూసుకో వాలి కానీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాలను దెబ్బతీయాలనుకోవడం చేతకాని తనమేనన్నారు. దేశంలో మచ్చలేని నేతగా ఉన్న తమ నేత నారా చంద్రబాబు నాయుడుకు మరక అంటించే ప్రయత్నాలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలవలేమన్న నమ్మకంతోనే ప్రతి పక్షాలపై అక్రమ కేసులు పెట్టేందుకు కుట్రలు పన్నుతోంద న్నారు. ఇలాంటి కేసులకు భయపడే ప్రసేక్తేలేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కోడు మూరు, గూడూరు మండలాల టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. ధీక్షలో టీడీపీ శ్రేణులు సి.బి లత,భాగ్యరత్న, ఆంధ్రయ్య, రవీంద్ర,లక్ష్మయ్య,అమడగుంట్ల వెంకటేశ్వర్లు, శంకరరెడ్డి, ఎల్లప్పనాయుడు,చిల్లబండ భాష, ప్యాలకుర్తి వెంకటేశ్వర్లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు,గూడూరు మండల టీడీపీ కన్వీనర్లు కోట్ల కవితమ్మ,కె.యి మల్లికార్జున, గజేంద్ర గోపాల్, గోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై మెయిన్స్ పరీక్షకు..
# 443 మందికి అర్హత



**కర్నూలు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ 2 వ బెటాలియన్ లో 14 వ రోజు దేహదారుడ్య పరీక్షలు జరిగాయి. ఈ దేహదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్, కర్నూలు జిల్లా ఎస్పీ జి . కృష్ణ కాంత్, అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల పర్యవేక్షించారు. ఈ రోజు 800 మంది అభ్యర్దులకు గాను 623 మంది అభ్యర్దులు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 583 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 511 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.100 మీటర్ల పరుగు పరీక్షలో 511 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 388 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.లాంగ్ జంప్ లో 511 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.422 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.ఎస్సై మెయిన్స్ పరీక్షకు బుదవారం 443 మంది అర్హత సాధించారు.

**హాజరు కాని అభ్యర్థులకు ముఖ్య గమనిక....**

వివిధ కారణాలతో ఇప్పటి వరకు హాజరు కాని అభ్యర్దులకు గురువారం నుండి సెప్టంబర్ 22 వ తేది మధ్యలో వీలైన రోజులలో ఎప్పుడైనా ఎస్సై అభ్యర్దులు ఈవెంట్స్ కు హాజరు కావచ్చు. పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్దులకు కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్‌లో ఆగష్టు 25 వ తేది నుండి దేహదారుడ్య పరీక్షలు జరుగుతున్నాయి. ఆగష్టు 25 వ తేధి నుండి ఇప్పటి వరకు దేహదారుడ్య పరీక్షలకు హాజరు కాని అభ్యర్దులు గురువారం నుండి సెప్టెంబర్ 22 వ తేది వరకు వీలైన రోజులలో దేహదారుడ్య పరీక్షలకు ఎస్సై అభ్యర్థులు ఎప్పుడైన హాజరు కావచ్చు అని కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ 4 వ తేది సోమవారం జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షల్ని సెప్టెంబరు 21 తేదికి , సెప్టెంబర్ 5 వ తేది జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షల్ని సెప్టెంబరు 22 వ తేదికి వాయిదా వేసిన విషయం అందరికి తెలిసిన విషయమే. ఈ రెండు రోజులలో వర్షం కారణంగా దేహదారుఢ్య పరీక్షలు వాయిదా పడ్డాయి . వర్షం కారణంగా రాని అభ్యర్దులు కూడా సెప్టంబర్ 22 తేది లోపల ఎప్పుడైనా ఎస్సై అభ్యర్దులు దేహదారుఢ్య పరీక్షలకు హాజరు కావచ్చు అని కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ తెలిపారు.

# మండల, గ్రామస్థాయి నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం




**కర్నూలు న్యూసిటి, సెప్టెంబరు 13, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును గురించి ప్రజలకు వివరించేందుకు ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా నాయకులు మూకుమ్మడిగా ఒకటే తీర్మాణం చేశారు. అధినేత విడుదల అయ్యేందుకు పోరాటాలు కొనసాగించేందుకు క్యాడర్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ ఇంచార్జీలు నిరాహారదీక్షలు మొదలుపెట్టారని నియోజకవర్గాల్లో పూర్తి అయిన తరువాత ప్రతి మండలంలో నిరాహారదీక్షలు కొనసాగించి తదుపరి గ్రామస్థాయి పోరాటాలను ఉధృతం చేస్తామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి టి నాయుడు పేర్కొన్నారు. బుధవారం కర్నూలు నియోజకవర్గంలో జరుగుతున్న నిరాహారదీక్ష శిబిరానికి వెళ్లి అక్కడ దీక్షకు పూనుకున్న నాయకులకు సంఘీభావం తెలియజేశారు. ఈసందర ్బంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్‌మెంట్‌కు (నైపుణ్యాభివృద్ధి) సంబంధిచిన కేసులో ఏవిధమైన సంబంధం లేదని ఇది కేవలం వైసీపీ వారు వేసిన తప్పుడు కేసని వారు చేస్తున్న తప్పుడు ప్రచారం తప్ప మన నాయకుడు ఎలాంటి తప్పు చేయలేదనేది సత్యమని ఈవిషయాన్ని ప్రజలందరికి అర్థమయ్యేలా పార్టీ క్యాడర్ తెలియజేప్పాలని కోరారు. మన నాయకుడు విడుదలై త్వరలో ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఎలాంటి అధైర్యానికి లోనుకాకుండా ఏవరి పరిధిలో వారు పోరాటాలు కొనసాగించాలని తెలిపారు. మోసకారి సైకో జగన్ కేవలం చంద్రబాబును జైలుకు పంపాలన్న దురుద్దేశ్యంతో చేసిన కుట్ర మాత్రమేనని స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఎంతో మంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం, ఉద్యోగ అవకాశాలు కల్పించిన మన నాయకుని చిత్తశుద్ధిని ఏవరు కాదనలేకున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చింది అజయ్‌కల్లంరెడ్డి కానీ అతనిపై ఎందుకు కేసు పెట్టలేదని ప్రశ్నించారు. ఇలాంటి కుట్రలను చేధించడం చంద్రబాబు కొత్తకాదని ఈకేసును వారు చేధించి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు.

## చంద్రబాబు బయటకు రావాలని సంతకాల సేకరణ..!



**కర్నూలు న్యూసిటి, సెప్టెంబరు 13, ప్రభాతవార్తః** టిడిపి అధినేత చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేసి ఆయన బయటకు రావాలని సంతకాల సేకరణ చేపట్టినట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టీజి భరత్ అన్నారు. నగరంలోని నాల్గవ వార్డు మంగలి వీధిలో ఆయన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి సూపర్6 పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై పెట్టిన కేసు ఎత్తివేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి అందజేసేందుకు ప్రజల నుండి సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు.తమ పార్టీ అధినేత చంద్రబాబును అరెస్టు చేసి రాష్ట్రంలో అధికార పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్నారు. చంద్రబాబు అరెస్టుతో ప్రజల దృష్టి మళ్లించాలనుకున్నారని అరెస్టు ద్వారా ఏదో సాధించాలనుకున్నా చివరికి వారికి వారే సెల్ఫ్‌గోల్ వేసుకున్నట్లు అయిందన్నారు. ఎలాంటి అధారాలు లేకుండా కేవలం చంద్రబాబు మీద అనుమానంతో అరెస్టు చేశారన్నారు. ఈ అరెస్టుతో తమకెంతో బలం వచ్చిందన్నారు. ప్రజలందరు ఈవిషయంపై ఎంతో అలోచిస్తున్నారని అన్యాయంగా చంద్రబాబును అరెస్టు చేశారని మహిళలు అవేదన చెందుతున్నారన్నారు.చంద్రబాబు నిర్ధేశించిన విధంగా కార్యక్రమాలు చేస్తున్నామని పార్టీని మరింత బలంలో ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రం ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు ఉట్ల రమేష్, చెన్న, సయ్యద్ బాష, జావిద్, నరసింహ, నాగేశ్వరమ్మ, నాగరాజు, భాస్కర్, ఎల్లయ్య, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అఖిలప్రియ దీక్షకు
# న్యాయవాదుల మద్దతు

**ఉయ్యాలవాడ,సెప్టెంబర్13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆళ్లగడ్డ తాలుకాలో బుధవారం మాజీ మంత్రి అఖిలప్రియ రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది.ఆమె దీక్షకు మద్దతుగా ఆళ్లగడ్డ అడ్వకేట్ అసోసియేషన్ న్యాయవాదులు మద్దతుగా నిలిచారు.టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నిత్యం ప్రజాసేవ గురించే ఆలోచించే గొప ్ప నాయకుడన్నారు.ఈ రోజు న్యాయవాదులందరూ కలిసి మా దీక్షకు అండగా నిలిచారంటే అది నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగస్తులకు, అధికారులకు,రైతులకు మంచి మనస్సుతో పనులు చేయడమేనని అది ఆయన నిజాయితీకి నిదర్శమని ఆమె అన్నారు.అలాంటిది ఆయన స్కామ్ చేశాడంటే ఎవరు నమ్మరన్నారు.ఇది కేవలం వైసీపీ ప్రభుత్వం చేసిన కుట్ర మాత్రమేనని ఇలాంటి వాటికి తెలుగుదేశం పార్టీ నాయకులుగాని,కార్యకర్తలుగాని భయపడరని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు రమణయ్య,ఉపాధ్యక్షులు మురళీగౌడ్,సెక్రటరీ శివప్రసాదరావు మరియు న్యాయవాదులు శ్రావణి,లత, నరసయ్య,వెంకటయ్య, రఘురామిరెడ్డి, వెంకటేశ్వర్లు, సుదర్శన్‌లు పాల్గొన్నారు.



## చంద్రబాబు అరెస్టుతో.. ఇద్దరు టీడీపీ నాయకులు
# గుండె పోటుతో మృతి




- వీరన్న మృతి పార్టీకి తీరని లోటు
- సుధాకర్‌నాయుడు మృతి పార్టీకి తీరని లోటు : మాజీ ఎమ్మెల్యే బీవీ

**గోనెగండ్ల సెప్టెంబరు 13 ప్రభాతవార్త** టీడీపీ అధినేత మాజీ సీఎం చంద్రబాబుకు ఏసీబీ కోర్టులో బెయిల్ రాలేదనే బెంగంతో గుండెపోటుకు గురై మృతి చెందిన బి.అగ్రహారం గ్రామానికి చెందిన సుధాకర్‌నాయుడు కుటుంబానికి ఎల్లవేళ్లల టీడీపీ పార్టీ అండగా ఉంటుందని..

2లో

## సూపరిన్‌డెంట్‌గా భాద్యతలు చేపట్టిన నూర్జహన్

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 13, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండల పరిషత్ కార్యాలయం సూపరిన్‌డెంట్‌గా నూర్జహన్ బుధవారం పదవి భాద్యతలు చేపట్టారు.ఆమె జాయినింగ్ లెటర్‌ను ఇన్‌చార్జ్ ఎంపిడిఓ సుబ్రమణ్యం శర్మ,ఎంపిపి సువర్ణమ్మలకు అందజేశారు. ఇక్కడ సూపరిన్‌డెంట్‌గా పని చేస్తున్న జ్యోతి పదోన్నతిపై కడప జిల్లా అమలాపురం ఎంపిడిఓగా బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో మైనార్టీ కార్పొరేషన్లో సూపరిన్‌డెంట్‌గా పనిచేస్తున్న నూర్జహన్ మెడికల్ లీవులో వెళ్లడంతో జిల్లా అధికారులు ఆమెను ఇక్కడకు బదిలీ చేశారు.

## మహాత్మ..సైకో జగన్‌కి బుద్ది ప్రసాదించు..

**ఆత్మకూరు సెప్టెంబర్13,ప్రభాతవార్త:** జగన్ ప్రభుత్వం అక్రమంగా, కక్ష సాధింపు దోరిణితో వ్యవహరిస్తూ చంద్రబాబునాయుడును అరెస్టు చేశారని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మోమిన్ అహ్మద్‌హుసేన్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని గాందీ పార్కు వద్ద మహత్మా గాంధీ విగ్రహానికి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు రిమాండును నిరసిస్తు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కక్ష సాధింపుతోనే నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాయలసీమ యువ నాయకులు అధికారి ప్రతినిది మొమిన్ ముస్తఫా, మాజీ జిల్లా ఉపాధ్యాక్షుడు మొమిన్ ఇస్మాయిల్ జబివుల్లా, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు గౌస్‌మాలిక్, మండల తెలుగు యువత ఉపాధ్యాక్షుడు జాకీర్, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు ఇక్బాల్, 6వ వార్డు టిడిపి ఇంచార్జీ ఇలియాస్, కలిముల్లా, ఖలిలుల్లా, జాకీర్, షేక్షా, సలాం, మాసుంవలి, తదితరులు పాల్గోన్నారు.

## వినాయక చవితిపై సందిగ్ధత..

**కోసిగి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** "పండితులు పంచాంగ రచనలో వివిధ విధానాలు పాటిస్తున్నారు.. దాంతో పండుగలలో అయోమయం ఏర్పడుతోంది.. ఒకరు దృక్ సిద్దాంతం అంటారు..మరొకరు సూర్య సిద్దాంతం అంటారు.. ఇంకొందరు చంద్రమానం అంటున్నారు..గతంలో కొంతమంది సాధుసంతులు పంచాంగకర్తలను కూర్చోబెట్టి తర్జన భర్జనలు మీరే పడండి.. అందరూ కలిపి ఒకే రోజున పండుగను ప్రకటించండి అని సూచించారు..అందరూ తలలూపారు.. అయితే మళ్లీ పరిస్థితి మామూలే"..

'ఆదిమూలం గణపతిం వందే శంభుసతం గణనాయకం..ఓం శ్రీంహ్రీం గం గణపతయే నమ:'

చిన్నా పెద్దా వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్దలతో చేసుకునే పండుగ వినాయక చవితి.. ఈ ఏడాది వినాయక చవితి 18, 19 తేదీలల్లో ఏ రోజున జరుపుకోవాలి అనే దానిపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.. చవితి తిథి 18,19 తేదీలలో రెండు రోజుల్లోనూ ఉండటంతో పండుగ నిర్వహణపై వివిధ వర్గాల్లో ఏ రోజు పండుగ చేసుకోవాలనే అనుమానాలు తలెత్తాయి.. ముఖ్యంగా వినాయక చవితి నిర్వహణపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి..అయితే ప్రముఖ వేద పండితులు శ్రీ లక్ష్మిగణపతి పీఠాధిపతి విధాత శ్రీ నాగేశ్వర శర్మ ఈ విషయంపై స్పష్టత ఇస్తున్నారు.. ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ద చవితి రోజున వినాయకచవితి పండుగను దేశమంతా జరుపుకుంటారని తెలిపారు.. అయితే ఈ సంవత్సరం సెప్టెంబరు 18,19 తేదీలల్లో రెండు రోజులు చవితి తిథి ఉందన్నారు.. దీంతో చవితి పండుగ ఏ రోజు జరుపుకోవాలన్న సందేహం అందరిలోనూ మొదలైందన్నారు.. ఏదైనా పండుగ చేసుకోవాలంటే ఆ పండుగకు సంబందించిన శుభ ఘడియలు ఉన్న సమయంలోనే జరుపుకోవాలని సూచించారు.. ఈ ఏడాది గణపతి చతుర్థి తిథి విషయంలో కూడా తగులు మిగులు వచ్చాయని తెలిపారు.. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న స్వయంభు కాణిపాకం వరసిద్ది వినాయకుడి దేవస్థానం కూడా ఈ విషయంపై స్పష్టత ఇచ్చిందని, చవితి తిథి ఈ నెల 18వ తేదీనే జరుపుకోవాలని సూచించిందని వివరించారు.. ఈ సంవత్సరం భాద్రపద శుద్ద చవితి 18వ తేదీ సోమవారం ఉదయం 10.15 నిమిషాల నుంచి మరుసటి రోజు ఉదయం 10.43 నిమిషాలు వరకు ఉంటుందని పండితులు శర్మ వివరిస్తున్నారు.. అంటే ఆ రోజే చవితి పూజ చేసుకోవాలన్నారు.. వినాయక కథలో చెప్పిన ప్రకారం చవితి తిథి 18వ తేదీ రాత్రి మాత్రమే ఉందని, అందువల్లే ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాకం ఆలయంలో బ్రహోత్సవాలు ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని తెలిపారు.. వినాయక చవితి పండుగను ఈ నెల 18వ తేదీనే సోమవారం రోజునే జరుపుకోవాలని సూచించారు.. కాగా 2000, 2009, 2010, 2019 సంవత్సరాలల్లో కూడా తిథి విషయంలో ఇటువంటి సందిగ్ధత తలెత్తినప్పుడు తదియతో కూడిన చతుర్థినే పర్వదినంగా జరుపుకోవాలని నిర్ణయించారని గుర్తు చేసారు.. అంతేకాకుండా వ్రతంలో చెప్పిన విధంగా రాత్రి గత చవితి తిథిని ప్రధానంగా భావించి ఏ రోజు రాత్రి భాగంలో చవితి ఉందో ఆ రోజు వ్రతం ఆచరించి అక్షింతలు తలపై వేసుకుని తరువాత చంద్రుడును చూడాలని శాస్త్రం చెబుతోందని ఆయన వివరించారు.. కావున వినాయక చవితిపై సందిగ్ధత విడిపెట్టి ఈ నెల 18వ తేది సోమవారం నాడే వినాయక చవితిని జరుపుకోవాలని సూచించడం జరిగింది..

## జగనన్న కాలనీలను పరిశీలించిన ఎంపీడీఓ

**కౌతాళం, సెప్టెంబర్13, ప్రభాతవార్త ;** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని కుంటనహాల్ గ్రామ పంచాయతీలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా బుధవారంనాడు జగన్న కాలని, లేఅవుట్‌లో థర్డ్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్మాణాలను ఎంపీడీఓ సుబ్బరాజు, హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లాలికృష్ణ ఓ కలిసి పరిశీలించారు. నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. పనులను నాణ్యతగా చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అదే గ్రామ పంచాయతీలో ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఆ తర్వాత గ్రామ సచివాలయంను తనిఖీ చేసి సిబ్బంది హాజరు రికార్డు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నూతన గ్రామ సచివాయ భవనం పరిశీలించారు. ఈయన వెంట అదనపు కార్యక్రమ అధికారి జుబేర్‌అహ్మద్, నాయకుఉ శివరామ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నూర్‌బాషా, టెక్నికల్ అసిస్టెంట్ చిన్న నాగన్న, ఫీల్డ్ అసిస్టెంట్ గౌస్ తదితరులు ఉన్నారు.

## జగనన్న సురక్ష ఆరోగ్య అవగాహన కార్యక్రమం

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్13,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయం నందు మండలంలోని టంగుటూరు,పలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు,ఎంపిడివో శివరామయ్య,వైద్యసిబ్బంది,ఆశావర్కర్లు జగనన్న సురక్ష ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు,ఎంపిడివో శివరామయ్యలు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో హౌస్ టూ హౌస్ సర్వేచేసి ప్రతి కుటుంబంలో ఉన్న ఆరోగ్య సమస్యలను యాప్‌లో అప్‌లోడ్ చేసి ఆరోగ్య సమస్యలు రెఫర్ తీవ్రంగా ఉన్నవారిని రెఫర్ చేయాలన్నారు.ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఈనెల 15వ తేది నుండి 30వ తేది వరకు జరుగుతుందన్నారు.అదే విధంగా 30వ తేది తరువాత రెఫర్ చేసిన వారిని మెడికల్ క్యాంప్‌ల ద్వారా వైద్యులు ట్రీట్‌మెంట్ చేస్తారన్నారు.కావునా ఆరోగ్య సిబ్బంది సర్వేచేసి ప్రజలకు అందుబాటులో ఉండి ఇటు ప్రజలకు అటూ ప్రభుత్వానికి మంచి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ నల్లగట్ల వెంకటేశ్వర్లు,వైద్య సిబ్బంది,సూపర్‌వైజర్లు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు నోటుపుస్తకాలు పలకలు పెన్నులు పంపిణీ

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్13,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మనందాచారి ఆధ్వర్యంలో గ్రామంలోని వీపీయూపీ పాఠశాల మరియు ఉర్దూ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పలకలు,నోటుపుస్తకాలు,పెన్నులను బుధవారం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మనందాచారి మాట్లాడుతూ గాజులపల్లె నరసింహస్వామి భక్తబృందం సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉచితంగా అందించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగానే బాలిక విద్యను ప్రోత్సహిద్దాం,బాల్య వివాహాలను నిర్మూలిద్దాం అనే కార్యక్రమాల పై సదస్సు నిర్వహించారు.బాలిక విద్యను ప్రోత్సహించాలన్నా,బాల్యవివాహాలను నిర్మూలించాలన్నా అందరి సహాయ సహకారాలు కావాలన్నారు.అదే విధంగా బాలిక విద్యను ప్రోత్సహించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలకు విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు.అలాగే బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను బ్రహ్మనందాచారి వివరించారు.వీపీయూపీ పాఠశాల హెచ్ఎం రమాదేవి,ఉర్దూ పాఠశాల హెచ్ఎం రహీమ్‌బేగ్‌లు మాట్లాడుతూ మా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పలకలు,నోటుపుస్తకాలు,పెన్నులు పంపిణీచేసిన గాజులపల్లె నరసింహస్వామి భక్తబృందానికి,జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మనందాచారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా విద్య విశిష్ఠతను వారు విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు వెంకటరమణ,మహబూబ్ బాషా,రాజేష్ గౌడ్,అంగన్‌వాడీ టీచర్లు సుకన్య,శ్రీదేవి,బాలహనుమంతు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు మందులు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్13,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నడపబడుతున్న వైద్యశాలకు బుదువారంనాడు పోట్టి వెంకటేశ్వర్లు,డైరక్టర్ ఆర్.ఎస్.బ్రదర్స్ రిటైల్స్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ హైదరబాద్ మరియు జి.శ్రీనివాసరావు హైదరబాద్‌కు చెందిన ఇరువురు దాతలు శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు విరాళంగా పలురకాల మందులను అందజేసారు.ఈ సందర్బంగా దాతలు మాట్లడుతూ ఈ ఔషదాల విలువ సుమారు రూ.4 లక్షలు వరకు ఉంటుందని తెలిపారు.కాగా దాతలు ఈ ఔషధాలను సహయ కార్యనిర్వహణాదికారి ఎం.హరిదాసుకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్నదానం జి.మల్లికార్జున,వైద్యసిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## స్కూల్‌గేమ్స్‌టోర్నమెంట్ కమ్ సెలక్షన్ ప్రారంభం

**పగిడ్యాల, సెప్టంబరు 13,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బుధవారం అండర్ -17 స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్)టోర్నమెంట్ కమ్ సెలక్షన్ లోభాగంగా బాలుర విభాగంలో ఖో-ఖో పోటీలను జెడ్పీపాఠశాల ముచ్చుమర్రి వర్సెస్ జెడ్పీపాఠశానెహ్రూ నగర్ జట్ల పోటీలను మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు ప్రారంభించారు. ఈ సందర్బంగావారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపుఓటములన సమానంగా స్వీకరించాలన్నారు. ఒడినంతమాత్రాన బాధపడకూడదనీ, ఓటమి విజయానికి సంకేతమన్నారు. అనంతరం అండర్ -17విభాగంలో ఖో-ఖో, కబడీ, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, త్రోబాల్, షటిల్, టెన్నికాయిట్,యోగా మొదలగు క్రీడాపోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రషీద్‌మియ్య, ఎస్‌జీఎఫ్ మండల కోఆర్డినేటర్‌టి.కృష్ణ, పీడీలు వెంకటేష్, చందు, శ్రీధర్‌కుమార్, లావాణ్య, శ్రీడాభిమాని తోకల పీతాంబరరెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నంది అవార్డుకు
## ఎంపికైన దేశెట్టి చిత్రలేఖనం

**నందికొట్కూరు,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** జి.సి.ఎస్. వల్లూరి ఫౌండేషన్ ఆరు నిర్వహించిన చిత్రలేఖనంలో నందికొట్కూరు చిత్రకారుడు దేశెట్టి శ్రీనువాసులు అత్యంత ప్రతిభ కనపరిచి వేసిన చిత్రం జాతీయ బంగారు నంది అవార్డుకు ఎన్నికైందని నిర్వాహకులు దేశెట్టికి వాట్సాప్ ద్వారా సమాచారం అందజేశారని దేశెట్టి తెలిపారు. ఈ నెల 17న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్, వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ వి.ఆర్.శ్రీనివాసరాజు బహుమతి ప్రధానం ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో సైతం దేశెట్టి శ్రీనువాసుకు దాదాపు 40 వవరకు అవార్డులు రావడం జరిగింది.

## చెన్నకేశవ స్వామిని
## దర్శించుకున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి



**దేవనకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**శ్రావణ మాసం సంధర్భంగా కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు కొలువైన భూదేవి సమేత శ్రీ లక్ష్మీ కౌలుట్ల చెన్నకేశవ స్వామిని బుధవారం ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిలు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ హనుమంతు రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాలతో, పూలమాలతో సన్మానించి స్వామి తీర్థ ప్రసాదాలను అందచేశారు. ఎమ్మెల్యే సోదరులు మాట్లాడుతూ మా ఇంటి దేవుడు కౌలుట్ల రంగడుని ప్రతి శ్రావణ మాసం అందరం కలసి దర్శించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయ మనోజ్ రెడ్డి, మంత్రాలయం ఎంపిపి గిరిజమ్మ, ఎర్రిస్వామి, టెంపుల్ ఉద్యోగి సురేష్, పూజారి మురళి, దేవనకొండ పోలీసులు కుమార్, వెంకట శివుడు, భక్తులు, కొండిగాళ్ల పాల్గోన్నారు.

## అభివృద్ధి ప్రధాతకు సంకెళ్లా సిగ్గు..సిగ్గు..
## -వై నాగేశ్వర్‌యాదవ్



**కర్నూలు న్యూసిటి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తు తెలుగుదేశం పార్టీ నాయకులు నిరాహారదీక్షను చేపట్టారు. దీక్షకు టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు, కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజి భరత్, టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, టిడిపి జిల్లా అబ్జర్వర్ మూర్తి, టిడిపి నాయకులు నాగరాజుయదవ్‌లు పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఉచిత శిక్షణ తీసుకొని ఉత్తమమైన కంపెనీల్లో జాబ్ చేస్తు ఉన్న విద్యార్ధిని విద్యార్థుల కుటుంబాలు శిక్షణ సమయంలో మాకు ఖర్చు అయిన డబ్బులను మేం తిరిగి ప్రభుత్వానికి చెల్లిస్తాం దయచేసి నారా చంద్రబాబు నాయుడును విడుదల చేయండి అని శిక్షణ తీసుకున్న విద్యార్థుల కుటుంబాలు చెబుతున్నాయి. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని వారు విమరి ్శంచారు. చంద్రబాబును విడుదల చేసేంతవరకు గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాలతో పోరాడతామని ప్రజాక్షేత్రంలో ఈ వైసీపీ నాయకులకు తగిన బుద్దిచెప్పి టిడిపిని గెలిపించి తిరిగి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసేంతవరకు పోరాడతామన్నారు. అరాచకత్వం, రాక్షసత ్వం చూపిస్తున్న ఈ వైసీపీకి ముఖ్యమంత్రికి తగిన బుద్ది చెబుతామని వారు హెచ్చరించారు. అనంతరం దోన్‌లోని కొండపేట తెలుగుదేశం పార్టీ నాయకులు చక్రపాణి చెల్లెలుకు లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ తరుపున లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ వై నాగేశ్వర్‌యాదవ్ చేతుల మీదుగా వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డోన్ నియోజకవర్గ ఇంచార్జీ రామసుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండల అధ్యక్షులు సుబ్బయ్య, చల్లా అనుదిప్, కుల్లయప్ప, టిడిపి నాయకులు, లయన్స్‌క్లబ్ నాయకులు పాల్గొన్నారు. డిస్ట్రిక్ గవర్నర్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ తరుపున ప్రపంచవ్యాప్తంగా రోజుకు కొన్ని కోట్లు హెచ్చించి ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో లయన్స్‌క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు.

## పురాతన దేవాలయాలను డీడీఎన్ స్కీంలోకి చేర్చాలి

**ఆదోనిటౌన్, సెప్టెంబర్13, ప్రభాతవార్త ;** పట్టణ ప్రాంతాల్లోని పురాతన దేవాలయాలను కూడా డీడీఎన్ స్కీంలో చేర్చాలని, అలాగే వేదపండితుల ఉద్యోగాలు కూడా పెద్ద మనసుతో భర్తీ చేయాలని రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెల్లాల మధుసూదనశర్మ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు కూడా ధూపదీప నైవేద్య స్కీంను వర్తింపజేసి నిరుపేద అర్చకులను ఆదుకోవాలని, ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మధుసూధనశర్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పల్లె ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలకు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఇనామ్ భూములు లేని దేవాలయాల్లో పూజా కైంకర్యాలు సరిగా జరగడంలేదని గుర్తించి, అలాంటి దేవస్థానాలన్నింటికీ ధూపదీప నైవేద్య స్కీంను ఏర్పాటు చేసి రూ.5 వేలు ఇచ్చి నిరుపేద అర్చక కుటుంబాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. అలాగే 2019 సంవత్సరంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ.10 వేలు పెంచడం జరిగిందన్నారు. అయితే కులాల ప్రాతిపదికన నూతన దేవస్థానాలు పెరిగిపోతున్నందు వల్ల పురాతన దేవస్థానాలకు భక్తులు రావడం తగ్గి అర్చకులకు తగిన జీవనాధారం లేక చాలా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కావునా పట్టణ ప్రాంతాల్లో ఉన్న పురాతన దేవాలయాలను అధికారుల ద్వారా గుర్తించి వెంటనే అర్చక కుటుంబాలను ఆదుకోవాలని సీఎంకు, దేవదాయ, ధర్మదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను కోరడం జరిగిందన్నారు. ఎండోమెంట్ పరిధిలోని పెద్దపెద్ద దేవస్థానాల్లో ఖఖళీగా ఉన్న 3 వేల వేద పండితుల ఉద్యోగాలను కూడా భర్తీ చేసి వేదము చదువుకున్న బ్రాహ్మణులను ఆదుకోవలని సీఎంకు విజ్ఞప్తి చేశారు.

## పుల్లగుమ్మిలో జగనన్న భూహక్కు పత్రాలు పంపిణీ

**వెల్దుర్తి,సెప్టెంబర్13,ప్రభాతవార్త :** మండలంలోని పుల్లగుమ్మి గ్రామంలో సర్పంచ్ వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన బుధవారం గ్రామసచివాలయంలో జగనన్న భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల తహాశీల్దార్ శివరాముడు,సర్పంచ్,రీసర్వే డిటి దీపికతో కలిసి రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా రీసర్వే చేయించి,వారి పొలం వద్ద హద్దు రాళ్లు ఏర్పాటుచేయించడం జరుగుతుందన్నారు.రీసర్వే పూర్తి అయిన రైతులకు భూహక్కు పత్రాలను పంపిణీ చేస్తామన్నారు.రీసర్వే జరుగు గ్రామాల్లోని రైతులు రీసర్వే చేసేందుకు వచ్చిన అధికారులకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వెంకటేశ్వర్లు, రీసర్వే డిటి దీపిక,విఆర్వో యల్లక్రిష్ణ,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం ప్రొగ్రామ్

**నంద్యాల టెక్కె, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని ఆర్టీసి ప్రయాణికుల సౌకర్యార్థం మెరుగైన సేవలు అందించడానికి సమస్యల పరిష్కారానికి నేడు డయల్ యువర్ డిఎం ప్రొగ్రామ్‌ను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజరు ఏ గంగాధర్‌రావు తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసి బస్సులోను, వివిధ రూట్‌లలో ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం గురువారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రయాణికులు తమ సమస్యలు, సలహాలు, సూచనలు సెల్‌నం.9959225800 ఫోన్‌చేసి తెలియజేయాలని కోరారు. సమావేశంలో అసిస్టెంటు మేనేజరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉపాధ్యక్షులు
## మాతృమూర్తి పుల్లమ్మ అకస్మిక మరణం

**కర్నూలు న్యూసిటి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** కర్నూలు మండల ఉపాధ్యక్షులు దొమ్మరి మధు మాతృమూర్తి పుల్లమ్మ రుద్రవరంలో అకస్మిక మరణం పొందారు. ఆమె పార్థివదేహాన్ని కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జీ మీసాల ప్రేమ్‌కుమార్, కన్వీనర్ సద్దల మధుకిశోర్ సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5 వేలు ఆర్థికసాయాన్ని అందించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో బిజెపి ముఖ్యకార్యకర్తల ఇళ్ళల్లో ఇలాంటి అశుభాలు జరిగినప్పుడు తక్షణ సహాయం కింద రూ.5000 ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే ముఖ్య కార్యకర్తల ఇళ్ళల్లో వధువు పెళ్లికి కూడ ఇలాగే 5,000 ఆర్థికసాయాన్ని అందిస్తున్నామని, అంబేద్కర్ నగర్‌లో శంకర్, కోడుమూరు మండల పులకుర్తిలో నాగేంద్రకు, దేవమడలో పేద వధువు పెళ్లి వస్త్రములు ఇచ్చామని తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి

**నందవరం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యలు పరిష్కరించాలని ఫీల్డ్ అసిస్టెంటు అధ్యక్షుడు వీరేష్‌గౌడ్ మండల పరిషత్ అధికారి దశరథరామయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్స్ చేస్తున్న పనిని గుర్తించి కనీస వేతం రూ.26,000లు చెల్లించాలని ఎన్ఎంఎంఎస్ యాప్ నందు వస్తున్న సాంకేతిక సమస్యల వల్ల చేసిన పనులకు కూలీల హాజరు పని ప్రదేశం నందు పోటోలు అప్లోడ్ కాక కూలీల హాజరుశాతం తగ్గిపోతుందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ల మ్యాన్డేస్ రీచ్ కాక డి గ్రేడ్ అవుతున్నారు. అందువల్ల ఫీల్డ్ అసిస్టెంట్‌లకు మ్యాన్డేస్ టార్గెట్ విధానం రద్దుచేయాలని, మా న్యాయమైన డిమాండ్లు అమలు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి కృష్ణ,కోశాధికారి శివ, ఉపాధ్యక్షులు సోమశేఖరు,కార్యవర్గ సభ్యులు అర్జునుడు, రామకోటి, కైరవాడి శివ, ప్రభాకర్, సాగర్, చిన్న ఈశ్వర్‌గౌడ్, వీరేష్ రామన్నలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు యూనియన్లకు
## గుర్తింపు ఇచ్చినందుకు సంభరాలు

**నందికొట్కూరు,సెప్టెంబర్ 13,ప్రభాతవార్త:** జీఓ నెం. 96 ద్వారా ఏపిపిటిడి నందు గల నేషనల్ మజ్దూర్ యూనియటీ అసోసియేషన్‌ను అతి పెద్ద అసోసియేషన్‌గా గుర్తింపు ఇచ్చి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పించినందుకు నందికొట్కూరు డిపో నందు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తు స్వీట్లను పంపిణి చేసి సి.యం.కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ వై.డి.ఆర్.స్వామి, పి.సుధాకర్,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఎంప్లాయిస్ యూనియన్ సంభరాలు :** రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయిస్ యూనియన్‌కు గుర్తింపు ఇవ్వడంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి అవకాశం వచ్చిందని ఉద్యోగుల సంఘం ఈ.లక్ష్మణ్‌గౌడ్, కార్యదర్శి కె.వి.గౌడ్, ఎం.ఎం.బాష, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పసికందు మృతికి కారకులైన
## వైద్యులపై చర్యలు తీసుకోవాలి..పిడిఎస్‌యూ




**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో గత కొద్ది రోజుల క్రితం పసికందు వైద్యుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందిన సంఘటనపై పూర్తి స్థాయిలో జిల్లా అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రదాన కార్యదర్శి మహేంద్ర బాబు సోమప్ప సర్కిల్ నందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ప్రైవేట్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసుకొని పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం పసికందు బోడ్డు దగ్గర చిన్న పాటి చికిత్స చేసి ఆ వైద్యుడి నిర్లక్ష్య కారణంగా మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే. ఈ సంఘటనపై వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు వచ్చి విచారణ చేసి వెళ్లిపోయారే తప్ప వారిపై ఇప్పటి వరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రైవేట్ క్లీనిక్‌లను ఏర్పాటు చేసుకొని అందులో మెడికల్ దుకాణం, ల్యాబ్ కూడ ఏర్పాటు చేసుకొని చిన్న పిల్లల రోగాలను ఆసరాగా చేసుకొని క్యాష్ చేసుకుంటున్నా జిల్లా అధికారులు కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదేవిధంగా సోమప్ప సర్కిల్ నందు మెడికల్ దుకాణంలో ఓ వైద్యుడు క్లీనిక్ ఏర్పాటు చేసుకొని చిన్న పాటి చికిత్సలు చేస్తూ వేల రూపాయలు వసూళ్లు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందిచి ప్రైవేట్ క్లీనిక్‌లపై, సోమప్ప సర్కిల్ నందు ఉన్న మెడికల్ దుకాణంలో క్లీనిక్ ఏర్పాటు చేసిన వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## డీఆర్‌ఓగా బాధ్యతలు చేపట్టిన కె.మధుసూదన్ రావు



**కర్నూలు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** జిల్లా నూతన రెవెన్యూ అధికారిగా కె.మధుసూదన్ రావు బుధవారం ఆయన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య లను వారి ఛాంబర్ల నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారిగా కర్నూలు జిల్లా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పాలనలో ప్రత్యేకత చూపాలని డిఆర్ఓ కె.మధుసూదన్ రావు కి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సూచించారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయండి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**




**కర్నూలు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ఇళ్ళ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన హౌసింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపీడీఓ లు, తదితరులతో హౌసింగ్, రీ సర్వే, ఉపాధి హామీ, ఎలక్షన్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ కు సంబంధించి ఇళ్ళ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కోడుమూరు, ఆదోని, వెల్దుర్తి మండలాల్లో ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి తక్కువగా ఉందని, వేగవంతం చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ, ఏ ఈ లను ఆదేశించారు. పురోగతి చూపని మండలాలకు సంబంధించిన అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. రీ సర్వే కి సంబంధించి స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ లో కోడుమూరు, ఓర్వకల్, వెల్దుర్తి మండలాల్లోని గ్రామాలు నిర్దేశించిన లక్ష్యాల కంటే తక్కువ చేస్తున్నారని సంబంధిత తహసిల్దార్లను కలెక్టర్ ప్రశ్నించారు. సెప్టెంబర్ 15 సాయంత్రం నాటికి కచ్చితంగా స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి బిలో బేస్మెంట్ లెవెల్ స్థాయిలో కోడుమూరు, పెద్దకడబూరు మండలాలలో పెండింగ్ లో ఉన్నాయని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఎలక్షన్స్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫార్మ్స్, జంక్ క్యారెక్టర్స్, డెలిషన్స్ నిర్దేశించిన గడువు లోపు పరిష్కా రం చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్ కి సంబంధించి ఏఈఆర్ఓ లు పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే సమావేశాలకు రాజకీయ పార్టీ ప్రతి నిధులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ గ్రౌండ్ ట్రూతింగ్ కి సంబంధించి ఒక్క రోవర్ కి ఒక టీమ్ 100 ఎకరాలు చేసే విధంగా లక్ష్యాన్ని కేటాయించడం జరిగిందని, ఖచ్చితంగా నిర్దేశించిన లక్ష్యాలు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్లో ఇంఛార్జి హౌసింగ్ పిడి సిద్ధ లింగ మూర్తి, పంచాయతీరాజ్ ఎస్ ఈ సుబ్రహ్మణ్యం, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామంలో అవినీతి చేసే
## విఆర్‌ఓపై సర్పంచ్ ఫిర్యాదు - మహనంది గంగాదేవి

**రైతుల పొలాలు ఆన్‌లైన్‌లో ఎక్కించాలంటే డబ్బులు వసులు చేస్తున్న విఆర్ఓ**

**తహశీల్దార్ చర్యలు తీసుకోకపోతే రైతుల ఆద్వర్యంలో నిరసనలు**

**తహశీల్దార్‌కు పిర్యాదు చేసిన సర్పంచ్**



**ఆత్మకూరు సెప్టెంబర్13,ప్రభాతవార్త:** రెవెన్యూశాఖలో గ్రామ విఆర్ఓ అవినీతి అక్రమాలు చేస్తూ గ్రామ రైతుల పంట పొలాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని గత ఆరునెలల నుంచి రైతులను వెంటా తిప్పు కుంటూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వెంకటాపురం విఆర్ఓపై గ్రామ సర్పంచ్ మహనంది గంగాదేవి ఆమె భర్త రాజేంద్రరెడ్డి బుధవారం తహశీల్దార్ ఉమారాణికి పిర్యాదు చేశారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని నెలల నుంచి మాజీ విఆర్ఓతో చేతులు కలిపి రైతుల నుంచి అధికంగా డబ్బులు వసులు చేస్తున్నారనే చర్చ జోరుగా జరుగుతుండడంతో కొంత మంది రైతులకు తమ పొలాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు తప్పని సరిగ్గా మాములు ఇవ్వాలి ్సందేనని గ్రామ విఆర్ఓ డిమాండ్ చేస్తున్నారని పిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఇలాంటి అవినీతి అక్రమాలు చేసే విఆర్ఓలు గ్రామం నుంచి తీసివేయాలని గ్రామ సర్పంచ్ ఆమె భర్త డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆత్మకూరు తహశీల్దార్ ఉమారాణి స్థానిక విఆర్ఓను పిలపించి సర్పంచ్ ఎదుట ఎందుకు ఇలా చేస్తున్నావని ప్రశ్నించారు. మాట చెప్పలేని విఆర్ఓ ముఖం చాటేశారని వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో రైతుల నుంచి విఆర్ఓలు చేస్తున్న అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ పత్రిక విలేకరులకు తెలియజేశారు.

## పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటాం




**నంద్యాల క్రైం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** పోలీస్ కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి భరోసా కల్పించారు. బుధవారం చనిపోయిన పోలీస్ కుటుంబాలకు లక్షరూపాయల చెక్కును అందజేశారు. ఉయ్యాలవాడ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తు అనారోగ్య కారణాలతో మృతిచెందిన డి సుభాన్ కుటుంబానికి కాపర్స్ ఫండ్ కింద లక్షరూపాయలు, రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రాజగోపాల్ కుటుంబానికి విడో ఫండ్ రూ.50 వేలు, ఫ్లాగ్ ఫండ్ రూ.25,000లను కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ముందుగా మృతిచెందిన కుటుంబ సభ్యుల యోగసమాచారం అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మృత్యువాత పడిన పోలీస్‌కుటుంబాలకు పోలీస్‌శాఖ ఎప్పుడు అండగా ఉంటుంది. ఏ సహాయం కావాలన్నా ఫోన్ ద్వారా లేదా స్వయంగా సంప్రదించవచ్చని ఎస్పీ తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు పెద్దపీట



**బనగానపల్లె, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఉద్యోగుల మరియు విశ్రాంత ఉద్యోగుల కొరకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ డిస్పెన్సరీని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం ప్రారంభించారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ప్రతినిధులతో ఆరోగ్యమిత్రలు ప్రజలకు ఎటువంటి సేవలు అందిస్తున్నారని అడిగి తెలుసుకోవడమే కాకుండా స్తానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ డాక్టర్లతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ఎలాంటి ప్రభుత్వ సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి డాక్టర్లను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుప్రతిలో నేటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు కూడా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ డిస్పెన్సరీని ప్రారంభించడం జరిగిందని వారంలో ఐదు రోజులపాటు ప్రతి రోజు ఒక విభాగం వారు ప్రభుత్వ ఉద్యోగులకు వైద్యచికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. వీటిని బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులపాటు ఇతర నియోజకవర్గ విశ్రాంత ఉద్యోగులు ఇక్కడి సేవలను పొందవచ్చునని తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ప్రతినిధులతో మాట్లాడుతూ ఆరోగ్యమిత్రల పనితీరు ప్రభుత్వ ఆసుపత్రిలో సరిగా ఉండడంలేదని దీని వల్ల పేద ప్రజలు వారికి వచ్చినటువంటి జబ్బులకు ఎక్కడ చికిత్స తీసుకోవాలో తెలియక డబ్బులు ఖర్చు పెట్టుకోవడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం 2వేలకు పైగా జబ్బులకు ఆరోగ్యశ్రీ పరిధిలో వైద్య చికిత్సలు అందిస్తున్నప్పటికి ఆరోగ్యమిత్రల సమన్వయ లోపంతో ప్రజలకు తెలియక ఆసుపత్రిలో డబ్బులు ఖర్చు పెట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా ఆరోగ్యమిత్రలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు కనబడేటట్లు వారి యొక్క స్టాండ్లను ఏర్పాటు చేసుకోవాలని అక్కడి నుంచి ప్రజలకు సేవలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్‌జీవో బనగానపల్లె నియోజకవర్గ సంఘం అధ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్వర్లు, సెక్రటరీ అల్తాఫ్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ దాదావలి, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, రిటైర్డ్ టీచర్స్ బనగానపల్లె ప్రభుత్వ ఆసుప్రతి మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ సుజాత, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ నిరంజన్, పీడియాట్రిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఓ.లలిత, డాక్టర్ మంగ్యానాయక్, జనరల్ ఫిజీషియన్ విభాగానికి చెందిన డాక్టర్ ఎం.శైలజ, డాక్టర్ జగదీశ్వరరెడ్డి, అనస్తీషియా డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ కల్యాణి, చర్మవ్యాధి డాక్టర్ ఏ.జనార్ధన్, ఈఎన్‌టీ డాక్టర్ బి.చిన్నలింగన్న, ఆర్థోపెడిక్ డాక్టర్ రాఘవేంద్రారెడ్డి, కంటివైద్యులు మన్సుర్ నజీర్, జనరల్ సర్జన్ విభాగానికి చెందిన డాక్టర్ రాజేష్, స్త్రీ వ్యాధి విభాగానికి చెందిన డాక్టర్ ప్రశాంతి, పల్మనాలాజిస్ట్ డాక్టర్ లక్ష్మి, ఫ్యామిలీ కాన్సెప్ట్ డాక్టర్ ఎం.రంగస్వామి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ జగదీష్, చంద్రప్రతాప్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌తో వైసీపీకి పతనం మొదలైంది



**కౌతాళం, సెప్టెంబర్13, ప్రభాతవార్త ;** మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌తో వైసీపీకి పతనం మొదలైందని, వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో గుణపాఠం చెబుతారని టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కౌతాళంలోని బస్సు ప్రాంగణం వద్ద టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు, భారీ ఎత్తున సంఘీభావం తెలిపారు. టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో సంబరాలు చేసుకుంటున్న వైసీపీ పార్టీకి పతనం మొదలయ్యిందన్నారు. చంద్రబాబుకు మేము సైతం అంటూ మద్దతు తెలుపుతూ రిలే దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడు బయటికి వస్తారన్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, క్లస్టర్‌ఇన్‌చార్జిలు అడివప్పగౌడ్, వెంకటపతిరాజు, కొట్రేష్‌గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు రహమాన్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజానంద్, టీయన్ఎంసెఫ రాష్ట్ర కార్యదర్శి శివమూర్తి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, కురువ వీరేష్, మౌలాసాబ్, హాల్వి ఉసేని, కౌతాళం మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు దీక్షలో కూర్చొన్నారు. కోసిగి బీసీ సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, జ్ఞానేష్, చావిడి వెంకటేష్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్‌సాబ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజాబాబు, ఐటీడీపీ మంజునాథ్, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా రెండు వర్గాలుగా తేదేపా నాయకుల రిలేనిరాహార దీక్షలు



**ఆదోనిటౌన్, సెప్టెంబర్13, ప్రభాతవార్త ;** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమ అరెస్టు, రిమాండ్‌ను నిరసిస్తూ బాబుకు మద్దతుగా బుధవారం నుంచి మంగళవరం వరకు తేదేపా నాయకులు ఆదోనిలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఓ వైపు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు వర్గం రిలే నిరాహారదీక్షకు కూర్చుంటే మరోవైపు అసమ్మతి వర్గానికి చెందిన మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్‌లు సూరం భాస్కర్‌రెడ్డి, మాన్వి దేవేంద్రప్పవర్గం అంబేద్కర్ (సాక్షిగా) విగ్రహం వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఎన్టీఆర్ కూడలిదీక్ష శిబిరంలో మీనాక్షినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలకు పిలుపునివ్వడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో ఒక నియమంత సీఎం పైశాచికపాలన జరుగుతుందన్నారు. ప్రజాక్షేత్రంలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర పన్ని చంద్రబాబునాయుడిని తెలుగుదేశం పార్టీని అణిచివేయాలని, బాబును ఎలాగైనా జైలులో ఉంచాలని అక్రమంగా అరెస్టు చేయించిన విషయం యావత్ తెలుగు ప్రజలకు తెలిసిందేనన్నారు. బాబుకు జరిగిన అన్యాయానికి, అనవసర కేసులను చూసిన అన్ని రాష్ట్ర పార్టీ నాయకుఉ, జనసేన, ఇండియా కూటమి నాయకులు, మేధావులు, ప్రజాసంఘాలు అందరూ కూడా ఖండిస్తున్నారన్నారు. బాబుకు అండగా నిలబడుతున్నారన్నారు. ఇలాంటి సైకో సీఎం ఎప్పుడు గద్దె దింపుతామా అంటూ రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్‌లు సూరం భాస్కర్‌రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ బాబు అరెస్టుతో వైకాపా పతనం ఆరంభమయ్యిందని, జగన్ జైలుకి వెళ్లినప్పుడు 16 నెలలకు పైగా జైలులో ఉన్నప్పుడు కానీ రాష్ట్రంలో ఏ పార్టీల వారు సంబరాలు జరుపుకోలేదన్నారు. వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు అనుచరులు బాబు అరెస్టుతో పైశాచిక ఆనందం పొందుతూ సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు, గతంలో తేదేపా అధికారంలో ఉన్నా కానీ రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధితో పనిచేసింది కానీ రాజకీయ కక్ష్యసాధింపుగా, వ్యక్తిగతంగా ఏనాడు మలుచుకోలేదన్నారు. వైకాపా ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధిలేక ఇలాంటి అక్రమ అరాచకాలపై వక్రబుద్ధితో ఉందంటూ వైకాపా ప్రభుత్వంపై వైకాపా శ్రేణులను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలందరూ వైకాపా తీరును గమనిస్తున్నారన్నారు. ఓటు అనే ఆయుధంతో రానున్న ఎన్నికల్లో వైకాపాకు తగినబుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టీడీపీ నాయకులు ఉమాపతినాయుడు, బుద్ధారెడ్డి, మాజీ ఎల్ఎల్‌సీ మెంబర్ బసాపురం రామస్వామి, మైనార్టీ నాయకులు సాదిరవూఫ్, ఫకృద్దీన్, టీఎన్ఎస్ఎఫ నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# ఈనెల 19న ముఖ్యమంత్రి డోన్ పర్యటన



**నంద్యాల, సెప్టెంబరు 13, ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 19న డోన్ పట్టణానికి రానున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జేసి రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య అన్నిశాఖలఅ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 19న కృష్ణగిరి మండలం లక్కసాగరం వద్ద 74 చెరువులకు నీటిని నింపే పంప్‌హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం డోన్ పట్టణంలో బహిరంగసభలో పాల్గొంటారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను పక్కా ప్రణాళిక రూపొందించుకొని పనులు చేపట్టి సిఎం పర్యటనను సాఫీగా విజయవంతం చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులు బాధ్యతాయుతంగా చేపట్టాలన్నారు. హెలిప్యాడ్ ప్రాంతంలో దుమ్ములేయకుండా వాటరింగ్ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని అర్‌అండ్‌బి అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. విద్యుత్ నిరంతరంగా ఉండేవిధంగా చూడాలన్నారు. హెలిప్యాడ్ మీటింగ్ పరిసరాల్లో డాక్టరు మందులు సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంఅండ్‌హెచ్‌ఓను అదేశించారు. ఆహారపదార్థాల్లో కల్తీలేకుండా జాగ్రత్తగా చెక్‌చేయాలని ఫుడ్‌సేఫ్టీ అధికారులను అదేశించారు. సభావేదిక ప్రాంతంలో తాగునీటి వసతి, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పరిషత్ డిప్యూటి సిఇఒ సుబ్బారెడ్డి, డిఆర్‌డిఏ పిడి శ్రీదర్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.వెంకటరమణ, ఆర్డీఓ శ్రీనివాసులు, డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, డోన్ ఆర్డీఓ వెంకటరెడ్డి, తహాశీల్దార్లు, అర్‌అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

# అరెస్టుకు నిరసనగా నేడు రిలే దీక్ష



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి అదేశాల మేరకు నేడు రిలే దీక్షలు చేపట్టుతున్నట్లు మండల పార్టి అధ్యక్షులు అమడాల మద్దిలేటి చెప్పారు. బుదవారము వారు కోవెలకుంట్లలోని తెలుగు దేశం పార్టి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి పై కక్షసాదింపులో బాగంగా అక్రమంగా అరెస్టు చేసిందని చెప్పారు. దానికి నిరసనగా నేడు కోవెలకుంట్ల పట్టణంలోని గ్రామ పంచాయితీ ఎదురుగా రిలే దీక్ష చేపట్టుతున్నట్లు చెప్పారు. దీక్షకు మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి హాజరు అవుతారని చెప్పారు. కావున మండలంలోని తెలుగు దేశం కార్యకర్తలు, గ్రామ నాయకులు, పాల్గొని విజయవంతము చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి ,పుల్లయ్య, గుంజలపాడు గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు చంద్రబాబును ఏమిచేయలేవు



**ఆత్మకూరు సెప్టెంబర్13, ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం టిడిపి అదినేత నారా చంద్రబాబు నాయుడుపై కుట్రపూరితంగా పెట్టిన కేసుల నుంచి కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. బుదవారం పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహారదీక్షను ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అదుపు తప్పిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా జీవనం స్తంబించేలా వైసిపి వ్యవహరించిందన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో మేదావులు గ్రహించాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని అదుపు చేసే నాదుడే కరవైయ్యారన్నారు. చంద్రబాబును నంద్యాల నుంచి వెహికల్‌లో విజయవాడ సిట్ కార్యాలయానికి తీసుకువెళ్తున్నపుడు పోలీసులు వ్యవహరించిన తీరు బాదాకరమన్నారు. అత్యుత్సాహం చూపిస్తున్న అధికారుల చిట్టా తయారు చేస్తున్నామన్నారు. నేడు హైదరాబాద్ ఐటి పరంగా ఎంతగానో అభివృద్ది చెందిందని అందుకు కృతజ్ఞతగా ఐటి ఉద్యోగులు అక్రమ అరెస్టు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయడం హర్శిందగ పరిణామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలిముల్లా, రాష్ట్ర కార్యదర్శి నాగుర్‌ఖాన్, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిరాజు, శ్రీధర్‌రెడ్డి, రాంమూర్తి, సుబ్బారాజు, అబ్దులాపురం బాషా, వెంకటరావు, గంగాధర్‌రెడ్డి, రవీంద్రబాబు, శరత్, మనోహర్, వడ్డే మురళి, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ హయాంలోనే అనర్హులకు పథకాలు



**చాగలమర్రి, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాన్ని జన్మభూమి కమిటీల ఆమోదంతో అనర్హులైన వారికి పథకాలు అందించారని ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్ శంకరమ్మబాయి, నీటి సంఘం అధ్యక్షులు శేషు రమేష్‌ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నయన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, తబీబ్ పవన్ కుమార్, వరికూటి వెంకటరాముడు, సుబ్బరాయుడు, సుబ్బన్న, రహిమాన్, బొల్లవరం శ్రీనివాసరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు దస్తగిరి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



**కొత్తపల్లి, సెప్టెంబర్13, ప్రభాతవార్త ;** ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలం లోని బండినాయిని పాలెం గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం బండినాయిని పాలెం గ్రామానికి చెందిన బైరాపురం గోపాల్ (23) డిగ్రి పూర్తిచేసి హైదరాబాద్ లో ప్రవేట్ సంస్థలో ఉద్యోగంచేస్తున్నాడు. అక్కడ ఒక అమ్మయిని ఇష్టపడి పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. కాని ఇతని ఆర్థికపరిస్థితి తెలుసుకున్న అమ్మయి తరుపున వాళ్ల పెళ్లికి అంగీకరించలేదు. వారం రోజుల క్రితం మృతుడి పెదనాన్న చనిపోయిన కారణంగా బండినాయిని పాలెం గ్రామానికి వచ్చాడు. వారి కుటుంబసభ్యులు పోలంసాగుకోసం అయిన అప్పుల గురించి చెప్పారు. కుటుంబ ఆర్థికపరిస్థితి గురించి మనస్థాపానికి గురై మంగళవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యచేసుకున్నాడు. మృతుడి తండ్రి బైరాపురం రామచంద్రుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చెసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# గ్రామ సేవకుని కుటుంబానికి అండగా ఉంటాం



**రచ్చుమర్రి(మంత్రాలయం), సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన గ్రామ సేవకుడు తలారి నరసప్ప కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నరసప్ప మృత దేహానికి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా మాధవరం నుండి తన సొంత గ్రామానికి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో గ్రామ సేవకుడు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కుటుంబ సభ్యులెవరూ అధైర్యపడాల్సిన అవసం లేదని చెప్పారు. అనంతరం సు ంకేశ్వరి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన అయ్యమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, ఏఎస్ఐ బందేనవాజ్, సర్పంచ్ ముక్కరన్న, వైసిపి నాయకులు రోగప్ప, బొజ్జప్ప, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాబు నిజాయితీపరుడైతే సీఐడీ ఎంక్వైరీకి సహకరించాలి



**చాగలమర్రి, సెప్టెంబర్13, ప్రభాతవార్త:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు నాయుడు నిజాయితీ పరుడైతే తనకు తానే సీఐడీ ఎంక్వైరీకి సహకరించాలని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ముత్యాలపాడు గ్రామంలో ఎంపిటిసి వరికూటి వెంకటరాముడు నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తప్పుచేసిన ఎంతటివారైనా చట్టం ముందు దోషులుగా నిలబడాల్సిందేనన్నారు. అంత అనుభవం ఉన్న నాయకుడు ఏ తప్పు చేయనప్పుడు సీఐడీ కస్టడీ కోరితే ఉలికిపాటు ఎందుకని ప్రశ్నించారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకే నోటీసులు ఇవ్వకుండా నాలుగు సంవత్సరాల తరువాత అరెస్ట్‌చేశారని కుంటిసాకులు వెతుకుతున్నరన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్రమంతా ధర్నాలు, నిరాహార దీక్షలు చేసినంత మాత్రన ఒరిగేదేమిలేదన్నారు. గాంభీరాలు పలికిన చంద్రబాబు నాయుడు ఇక నుండి గడ్డుకాల పరిస్థితి ఎదురవుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబును, తెలుగుదేశం పార్టీని లక్ష్యంగా చేసుకుని ఉంటే వైసీపీ ఏర్పడిన ప్రారంభంలోనే అందరిని జైలుకు పంపించేవారని సీఎంకు చట్టం పై గౌరవం ఉండడంతోనే ఎటువంటి కక్షసాధింపులు చేపట్టడంలేదన్నారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, సర్పంచ్ శంకరమ్మబాయి, నీటి సంఘం అధ్యక్షులు శేషు రమేష్, వరికూటి సుబ్బరాయుడు, సుబ్బన్న, రెహమాన్, చాంద్‌బాషా, గుర్రప్ప తదితరులు ఉన్నారు.

# అర్ధరాత్రి అరెస్టులు ప్రజాస్వామ్యానికి విఘాతం

**- చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్షలు - మాజీ ఎమ్మెల్యే భూమా**



**నంద్యాల, సెప్టెంబరు 13, ప్రభాతవార్తః** మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ప్రజల్లో వస్తున్న అదరణను చూసి ఓర్వలేకనే అర్ధరాత్రి అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విఘాతమని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు. ఈసందర్భంగా భూమా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతంలో పర్యటించడం ప్రజల నుంచి వస్తున్న అదరణ సభలకు వస్తున్న జనాలను చూసి వైకాపా నాయకులకు నిద్రపట్టడం లేదని ఎలాంటి అవినీతి లేకపోయినా చంద్రబాబును అరెస్టు చేశారని అరోపించారు. పట్టణంలో పాఠశాలలు, బంగారు అంగళ్ల తదితర షాపులు స్వచ్చదంగా మూసివేశారని తెలిపారు. కార్యకర్తలు ఎక్కడికక్కడ రోడ్లపైకి వచ్చి టైర్లు కాల్చి బంద్‌ను విజయవంతం చేశారు. జాతీయ మీడియా చంద్రబాబుకు మద్దతుగా నిలిచిందన్నారు. కక్షపూరితంగానే చంద్రబాబును అరెస్టు చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం టెండర్లు పిలువకుండానే బైజ్యూస్ సంస్థకు కొన్ని కోట్ల రూపాయల కాంట్రాక్టులు కట్టబెట్టారన్నారు ఇది అక్రమం కాదా అని నిలదీశారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఒక ఇంటర్వ్యూలో అర్నాబ్ గోస్వామి అడిగిన తమ వద్ద సాక్ష్యాలు లేవని కేవలం విచారించేందుకే అరెస్టు చేశామని తెలపడం నిజంకాదా అని ప్రశ్నించారు. చంద్రబాబును అరెస్టు చేసినంత మాత్రాన టిడిపి కార్యకర్తలు, నాయకులు భయపడుతారనుకుంటే అది వారి భ్రమ అని రెట్టింపు ఉత్సాహంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు పనిచేస్తారన్నారు. మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రిలేనిరాహారదీక్ష చేస్తున్న భూమాకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ నిరాహార దీక్షల్లో ముస్లింమైనార్టీ అధ్యక్షులు ముస్తాక్ మౌలానా అహమ్మద్, మాజీ ఆర్ఐసి చైర్మన్ ఎవి సుబ్బారెడ్డి, జిల్లెల శ్రీరాములు, టిడిపి కౌన్సిలర్లు మాబు వలి, పిచ్చికె నాగార్జున, జైనాబి, శ్రీదేవితో పాటు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'తప్పుడు కేసులతో తెదేపాని భయపెట్టలేరు ..'

**- రాజకీయ కక్షతోనే మాజీ సీఎం చంద్రబాబుపై కేసు**

**- ముఖ్యమంత్రి జగన్‌పై మండి పడిన మాజీ ఎమ్మెల్యే బీసీ**



**కొలిమిగుండ్ల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తప్పుడు కేసులతో తెలుగుదేశం పార్టీని భయపెట్టాలని చూస్తున్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి విమర్శించారు. బుధవారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్, రిమాండ్‌కు నిరసనగా తెదేపా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధనరెడ్డి మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన మాజీ ముఖ్యంత్రి చంద్రబాబుపై ఏమాత్రం ఆధారాలు లేకుండా రాజకీయ కక్షతో కేసు పెట్టారని విమర్శించారు. సిఎం వైఎస్ జగన్ తండ్రి అధికారంలో వుండగా ఇష్టానుసారంగా దోచేశారని, తాను చేసిన తప్పులే అందరూ చేస్తారని జగన్ బావిస్తున్నాడని అన్నారు. అధికారం ఉంది కదా ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందన్న అహంకారంతో సిఎం జగన్ వ్యవహరిస్తున్నారంటూ బీసీ జనార్ధనరెడ్డి మండిపడ్డారు. అధికారం శాశ్వతం కాదని, చేసిన తప్పులకు వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓవైపు ప్రజల్లో యువగళం పాదయాత్రకు వస్తున్న ఆదరణ, మరోవైపు చంద్రబాబు పర్యటనలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్న తీరును చూసి వైసీపీ ఓటమి భయంతోనే చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టిందని విమర్శించారు. ఈకేసులు ఎట్టి పరిస్థితుల్లో నిలబడవని, కార్యకర్తలంతా ఉత్సాహంతో పనిచేయాలని బీసీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నిరాహార దీక్షలకు ఎమ్మార్పీస్ మందకృష్ణ మాదిగ విభాగం నాయకులు దస్తగిరి, రామ్మోహన్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. మరోవైపు సిపిఐ పార్టీ నాయకులు, జనసేన నాయకులు, పలువురు ప్రజా సంఘాల నాయకులు దీక్షా శిబిరానికి చేరుకొని సంఘీభావం ప్రకటించారు. అనంతరం టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ బీసీ జనార్ధనరెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మూలే రామేశ్వరరెడ్డి, యువ నాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు పెట్నికోట హుస్సేన్‌రెడ్డి, కార్యదర్శి న ంద్యాల ప్రసాదు, కామిని క్రిష్ణరంగారెడ్డి, కామిని బాస్కరరెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, రవిప్రకాశ్‌రెడ్డి, బెలుం హుస్సేని, బొట్టుస్వామి, తోట శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేల్పనేరులో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వెలుగోడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వేల్పనూరు గ్రామంలో రూ.40లక్షలతో నిర్మించిన నూతన భవనాన్ని అలాగే రూ,12 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని శ్రీశైలం నియోజకవవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి బుధవారం ప్రారంభించారు. వేల్పనూరుకు వచ్చిన ఎమ్మెల్యేకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గంలో దశల వారిగా అన్ని అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, ఎం.పి. పి.లాలం రమేష్, సర్పంచ్ సర్దార్‌మియ్య వైకాపా నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, మండల జేసిఎస్ కన్వీనర్ తిరుపంరెడ్డి, ఎం.పి.టి.సి.జనాభారెడ్డి, వెంకటరామిరెడ్డి, పోతం అంకిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, ఐ.సి.డి.యస్. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నిరంతరం కొనసాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం:** అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం అనంతరం వేల్పనూరు గ్రామంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి 124వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిరంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలో ఆయన ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. ఇంకా ఏవైన ఉంటే వెంటనే పరిష్కారించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.